క్లుప్తంగా

రైతు బజార్ ఏర్పాటుకు స్థల పరిశీలన



వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

చిట్యాల: రైతు బజారు ఏర్పాటుకు మున్సిపాలిటీ శివారులోని ప్రభుత్వ భూమిని కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం పరిశీలించారు. జిల్లాలో సేంద్రియ పద్ధతిలో కూరగాయలు సాగు చేసే రైతులకు మార్కెటింగ్‌కు అనుగుణంగా రైతు బజార్ ఏర్పాటు చేసేందుకు భూమిని పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ జి.కృష్ణనాయక్ ఉన్నారు.

గురుకుల పాఠశాలకు..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలం అప్పాజీపేట గ్రామంలో బీసీ గురుకుల భవన నిర్మాణానికి ఆర్డీఓ అశోక్‌రెడ్డి బుధవారం స్థలాన్ని పరిశీలించారు. గ్రామంలోని సర్వే నంబర్ 123లోని భూమిని పరిశీలించారు. ఆయన వెంట నల్లగొండ తహసీల్దార్, సర్వేయర్ తదితరులు ఉన్నారు.

యూనిఫామ్ పంపిణీ



క్రీడల కోచ్‌లతో అదనపు కలెక్టర్ శ్రీనివాస్

నల్లగొండ: వివిధ క్రీడల కోచ్‌లకు కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో బుధవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్ యూనిఫాం అందజేశారు. డిస్ట్రిక్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎండీ అక్బర్ అలీ, బాక్సింగ్ కోచ్ రవీందర్, నల్లగొండ బ్యాడ్మింటన్ కోచ్ ప్రకాష్ నారాయణ, మిర్యాలగూడ బ్యాడ్మింటన్ కోచ్ రామకృష్ణ, నల్లగొండ హాకీ కోచ్ యావర్ పాల్గొన్నారు.

రాజ్యాంగ ప్రతులు అందజేత

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు అల్కా లాంబాను ఢిల్లీలోని ఏఐసీసీ నూతన కార్యాలయం ఇందిరాభవన్‌లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పాశం నరేష్‌రెడ్డి బుధవారం కలిసి హిందీలో ముద్రించిన రాజ్యాంగ ప్రతులను అందజేశారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజాస్వామ్య పరిరక్షణ సేవా సమితి ఆధ్వర్యంలో మూడు సంవత్సరాలుగా రాజ్యాంగ ప్రతులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

యువత ఆర్మీలో చేరాలి

నకిరేకల్ : దేశసేవ కోసం యువత ఆర్మీలో చేరాలని నల్లగొండ ఎన్‌సీసీ 31టీ బెటాలియన్ సీఈఓ కల్నల్ లక్ష్మారెడ్డి సూచించారు. నకిరేకల్‌లోని ఏవీఎం పాఠశాలలో బుధవారం నిర్వహించిన ఎన్‌సీసీ సెలక్షన్‌లో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్‌రెడ్డి, పీడీ నిమ్మల శంకర్‌గౌడ్, కొమ్ము మల్లయ్య, హరిమిత్ సింగ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీసీ ప్రవేశ పరీక్ష

శాలిగౌరారం: మండలంలోని వల్లాల గ్రామంలో గల ప్రభుత్వ మోడల్ స్కూల్‌లో జూనియర్ ఎన్‌సీసీ విభాగంలో ప్రవేశానికి బుధవారం నల్లగొండకు చెందిన ఎన్‌సీసీ 31 తెలంగాణ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ అధికారులు అర్హత పరీక్షలు నిర్వహించారు. పరీక్షలో ప్రతిభ కనబరిచిన 52 మంది విద్యార్థులను ఎన్‌సీసీకి ఎంపిక చేశారు. అనంతరం ఇటీవల సికింద్రాబాద్‌లో జరిగిన టీఎస్‌సీ క్యాంపులో షూటింగ్ విభాగంలో ప్రతిభ చూపిన పాఠశాల ఎన్‌సీసీ క్యాడెట్లకు సర్టిఫికెట్, జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో తెలంగాణ 31(టి) కమాండింగ్ అధికారి కల్నల్ లక్ష్మారెడ్డి, ఆర్మీ సుబేదార్ సత్పాల్‌సింగ్, హవల్దార్లు మహ్మద్ ఇబ్రహీం, రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ కృష్ణమోహన్, ఎన్‌సీసీ శిక్షకురాలు సంధ్యారాణి పాల్గొన్నారు.

షూ, బ్యాగులు అందజేత

మర్రిగూడ: శివన్నగూడ పాఠశాలలో విద్యార్థులకు దాతలు నెర్లకంటి శ్రీనివాస్, కళాదేవి మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ బజ్జూరి నవీన్ షూ, సాక్స్‌లు, బ్యాగ్‌లు అందజేశారు. ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శారద, ట్రస్ట్ సభ్యురాలు సరితా, మాజీ సర్పంచ్ చిట్యాల సబితాయాదగిరిరెడ్డి, మాజీ ఎంపీటీసీ మమత గోపాల్, శివన్నగూడ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఐకి సన్మానం

మర్రిగూడ: మేటిచందాపురం పరిధి ఇందుర్తి ప్రాథమిక పాఠశాలలో విద్యా వలంటీర్‌ను నియమించి మూడు సంవత్సరాలుగా వేతనం అందిస్తున్న ఇందుర్తి గ్రామానికి చెందిన పూర్వ విద్యార్థి, ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని విద్యార్థులు బుధవారం సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు బి.శ్రీశైలం, స్వప్న, మాజీ సర్పంచ్‌లు చెరుకు లింగంగౌడ్, జంగిలి లక్ష్మీప్రసన్న రవి, మాజీ ఎంపీటీసీ ఊరుపక్క నగేష్, అశోక్, యాసిన్, గణేశ్, హుస్సేన్, యాదగిరి, భిక్షం, రవి, అబ్బయ్య పాల్గొన్నారు.



ఎన్‌ఆర్‌ఐ కుంభం శ్రీనివాస్‌రెడ్డిని సన్మానిస్తున్న విద్యార్థులు

సార్వత్రిక సమ్మె ప్రశాంతం



నల్లగొండ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు



నల్లగొండ: సమ్మెలో పాల్గొన్న విద్యుత్ జేఏసీ నాయకులు



నల్లగొండ రైల్వే స్టేషన్ వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఉద్యోగులు



నకిరేకల్: ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయూ నాయకులు



నార్కట్‌పల్లి: రాస్తారోకో చేస్తున్న సీఐటీయూ నాయకులు



కట్టంగూర్ : ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

నల్లగొండ టౌన్: కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు అంబటి సోమన్న డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నల్లగొండ పట్టణంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ, బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, బ్యాంకు ఉద్యోగ సంఘాలు, కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల స్వతంత్ర ఫెడరేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించి క్లాక్‌టవర్‌లో సభ నిర్వహించారు. ఆయా సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్యుల పొట్టగొడుతు కార్పొరేట్లకు దోచి పెడుతోందన్నారు. ఎండీ.సలీం, కెఎస్.రెడ్డి, ఎండీ.మెయినోద్దీన్, గుర్రం వెంకట్‌రెడ్డి, జ్వాల వెంకటేశ్వర్లు, ఆచారి, నగేష్, దండంపల్లి సత్తయ్య, అవుట రవీందర్, వెంకట్‌రావు, వెంకన్న, నర్సింహ, ఈశ్వర్, అలీముద్దీన్, నందం, శ్యాంసుందర్, విజయలక్ష్మి, గీతారాణి, మల్లీశ్వరి, భిక్షం, సైదాచారి, రవి, అశోక్‌రెడ్డి, లెనిన్, సంజీవ, ప్రేమలత, శ్రీవాణి పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ ఉద్యోగుల సమ్మె

నల్లగొండ టౌన్: దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నల్లగొండ ప్రభుత్వ ఆస్పత్రి ఎదుట ఆరోగ్యశ్రీ ఉద్యోగులు నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. గోవిందరెడ్డి, నరేష్‌కుమార్, బూరుగు సైదులు, వేణు, నాగరాజు, రవి, రాధ, వినోద, కవిత పాల్గొన్నారు.

విద్యుత్ జేఏసీ నాయకుల నిరసన

నల్లగొండ: ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ నల్లగొండలో విద్యుత్ జేఏసీ నాయకులు విద్యుత్ సర్కిల్ కార్యాలయంలో నిరసన చేశారు. కార్యక్రమంలో పి.నాగేశ్వరరావు, డీఈ టీఈసీహెచ్.కృష్ణారావు, డీఈ కన్‌స్ట్రక్షన్స్ బి.వెంకటయ్య, డీఈ ఆపరేషన్స్ అన్నయ్య, ఏడీఈ శంకరయ్య ఏఓలు రవికృష్ణ, ప్రేమ మనోహరి, భిక్షపతి, చిట్యాల రాజు, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రామగిరి(నల్లగొండ): పాత పెన్షన్ (ఓపీఎస్) విధానాన్ని రద్దు చేయాలని సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ నడికుడి బ్రాంచ్ చైర్మన్ వెలిజాల రమేష్ డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నల్లగొండ రైల్వే స్టేషన్ ఆవరణలో ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. జె.వెంకటేశ్వర్లు, కోలా సత్యనారాయణ, పి. మల్హార అంజయ్య, బి.శ్రీశైలం, వినోద్ పాల్గొన్నారు.

ఎల్ఐసీ కార్యాలయంలో..

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా నల్లగొండ ఎల్ఐసీ బ్రాంచ్ ఉద్యోగులు నిరసన తెలిపారు. బ్రాంచ్ అధ్యక్షుడు పోలే లింగయ్య, సెక్రటరీ వేముల శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ కరుణాకర్‌రావు, రమేష్, క్రాంతికుమార్, ట్రెజరర్ సత్యనారాయణ, రామయ్య, చంద్రమోహన్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో ఎదుట..

దేశ వ్యాప్త సమ్మెకు మద్దతుగా ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం నల్లగొండ ఆర్టీసీ డిపో ఎదుట నిరసన వ్యక్తం చేశారు. నల్లగొండ రీజియన్ అధ్యక్షుడు కందుల నరసింహ, సహాయ కార్యదర్శి కె.శ్యాంసుందర్, డిపో అధ్యక్షుడు నరసింహయ్య, డిపో సెక్రటరీ గులాం రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కనగల్: దేశ వ్యాప్త సమ్మెలో భాగంగా కనగల్‌లో బుధవారం కార్మికులు ర్యాలీ నిర్వహించారు. ఐద్వా జిల్లా కార్యదర్శి పాలడుగు ప్రభావతి, సీఐటీయూ మండల కన్వీనర్ కానుగు లింగస్వామి, ఐద్వా మండల కార్యదర్శి సుల్తానా, డీవైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎండీ అక్రం, కట్ట స్వర్ణ, బి.నరసింహ తదితరులు పాల్గొన్నారు.

తిప్పర్తి : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మిక సంఘాల నాయకులు బుధవారం తిప్పర్తి మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. నన్నూరి వెంకటరమణారెడ్డి, మన్నెం భిక్షం, మంత్రాల మంగమ్మ, జంజరాల ఉమా, ఝాన్సీ, చంద్రయ్య, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం నకిరేకల్ పట్టణంలో వివిధ సంఘాలు, పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. బీఆర్‌టీయూ, ఐఎఫ్‌టీయూ, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ, బీసీపీ ఆధ్వర్యంలో కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నకిరేకల్ మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, వివిధ సంఘాల నాయకులు సిలివేరు ప్రభాకర్, అంబటి చిరంజీవి, గజ్జి రవి, బొల్లికొండ లింగయ్య, చెట్టిపల్లి కాశీరాం, సింగం రేణుక, ఉయ్యాల సైదులు, శోభారాణి, గోర్ల సోమన్న, యానాల లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో..

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నకిరేకల్‌లో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో రైతు సంఘం రాష్ట్ర మహిళా కన్వీనర్ కందాల ప్రమీల, సీపీఎం పట్టణ మండల కార్యదర్శులు వంటిపాక వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకట్‌గౌడ్, అంగన్‌వాడీ వర్కర్స్ జిల్లా అధ్యక్షురాలు పోటిచేటి నాగమణి, తాడ్వాయి రాములు, సూరారపు వీరయ్య, మల్హార్, సైదులు, వసంత, సుభాషిణి, కృష్ణ, అంజయ్య పాల్గొన్నారు.

చిట్యాల: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా చిట్యాలలో సీపీఎం, సీఐటీయూ, తెలంగాణ వ్యవసాయ కార్మిక, రైతు సంఘం, ఐద్వా, అంగన్‌వాడీ, ఆశా, మున్సిపల్, గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ర్యాలీలు నిర్వహించారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి, జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ, అర్రూరి శ్రీను, కత్తుల లింగస్వామి, మల్లం మహేష్, అరుణ పాల్గొన్నారు.

పీఆర్‌పీఎస్ ఆధ్వర్యంలో..

దేశవ్యాప్త సమ్మెలో భాగంగా పీఆర్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వరికల్ గోపాల్, నాగిళ్ళ యాదయ్య, బర్రె సంజీవ, బొబ్బిలి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

నార్కట్‌పల్లిలో..

నార్కట్‌పల్లి: లేబర్ కోడ్‌ల రద్దు, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణను కేంద్రం ఆపాలని కోరుతూ బుధవారం సీఐటీయూ ఆధ్వర్యంలో నార్కట్‌పల్లిలో ర్యాలీ, రాస్తారోకో చేశారు. సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చింతపల్లి బయన్న, ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, చెరుకు పెద్దులు, దండు రవి, ఆమనగంటి ఐలయ్య, కల్లూరి కంఠం, అర్థం శ్రీను, మహమ్మద్ అలీ, దండు నాగరాజు, సైదులు పాల్గొన్నారు.

కట్టంగూర్‌లో..

కట్టంగూర్ : సార్వత్రిక సమ్మె సందర్భంగా బుధవారం కట్టంగూర్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పెంజర్ల సైదులు, పత్తి సంఘాల జిల్లా కన్వీనర్ గంజి మురళీధర్, పాడిచేటి సులోచన, కత్తుల శంకర్, మురారి మోహన్, వెంకటమ్మ ఉన్నారు.

కేతేపల్లి: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం కేతేపల్లిలో అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, పంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు విధులను బహిష్కరించి సమ్మెలో పాల్గొన్నారు. అనంతరం సీపీఎం, సీఐటీయూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొజ్జ చినవెంకులు, సీపీఎం మండల కార్యదర్శి సీహెచ్.లూర్దుమారయ్య, కోట లింగయ్య, లకపాక రాజు తదితరరులు పాల్గొన్నారు.

శాలిగౌరారం: దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మండలకేంద్రంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సీపీఎం మండల కార్యదర్శి చలకాని మల్లయ్య, వేముల శంకర్, మామిడి రమేష్, గుండ్లపల్లి వెంకన్న, ఎర్ర రాములు, రమేశ్, కల్లూరి లింగయ్య, దాసరి దేవచిత్తం, సిరుపంగి రాములు, అంజయ్య పాల్గొన్నారు.

చండూరులో..

చండూరు : దేశవ్యాప్త సమ్మెలో భాగంగా సీపీఐ ఆధ్వర్యంలో బుధవారం చండూరు బస్టాండ్ ఎదుట రాస్తారోకో చేపట్టారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు నలపరాజు రామలింగయ్య, సీపీఐ మండల కార్యదర్శి నలపరాజు సతీష్, నాయకులు దోటి వెంకన్న, బరిగల వెంకన్న, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్ : దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా సీఐటీయూ, ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు గట్టుప్పల్‌లో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండ శ్రీశైలం, ప్రజా నాట్య మండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, కర్నాటి మల్లేష్, కర్నాటి వెంకటేశం, కర్నాటి సుధాకర్, రావుల నరసింహ, ఖమ్మం రాములు, మునుకు బుచ్చిరెడ్డి, అచ్చిన శ్రీనివాస్, వల్లూరి శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: సార్వత్రిక సమ్మెలో భాగంగా కార్మికులు మునుగోడులో భారీ ర్యాలీ నిర్వహించారు. రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్జ రామచంద్రం, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్గూరి నర్సింహ, సీపీఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, గోసుకొండ లింగయ్య, వరికుప్పల ముత్యాలు, ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి: దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం నాంపల్లిలో సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, ముత్తిలింగం, కొమ్ము లక్ష్మయ్య, రాములు, రమావత్ కవిత, లలిత, సునీత, రజిత, ఇందిరా పాల్గొన్నారు.

మర్రిగూడ : సార్వత్రిక సమ్మెలో భాగంగా బుధవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు ఈదుల భిక్షంరెడ్డి, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, బుర్ర శేఖర్, నిరంజన్, అంజయ్య, రమాదేవి,భిక్షంరెడ్డి, భాగ్యమ్మ, పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: నిరసన తెలుపుతున్న ఆరోగ్యశ్రీ ఉద్యోగులు



నల్లగొండ పట్టణంలో ధర్నాలో మాట్లాడుతున్న ఎల్ఐసీ ఉద్యోగులు



నాంపల్లి: ర్యాలీలో పాల్గొన్న ఆశా కార్యకర్తలు



కేతేపల్లిలో..



మర్రిగూడ: నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



చండూరు : రాస్తారోకో చేస్తున్న నాయకులు



తిప్పర్తి : ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



చిట్యాలలో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు



గట్టుప్పల్ : ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు



మునుగోడులో ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

ఘనంగా మహిళా శక్తి సంబరాలు



నల్లగొండ మండలం రాములబండలో సంబరాల్లో పాల్గొన్న సిబ్బంది

రామగిరి(నల్లగొండ): నల్లగొండ మండలంలోని రాములబండ గ్రామంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏపీఎం వినోద, సంఘం సభ్యులు, సీసీలు, వీఓలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

కట్టంగూర్ : స్వయం సహాయక సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని డీపీఎం మోహన్‌రెడ్డి అన్నారు. ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా బుధవారం కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీలు కారింగు శంకర్, జిల్లా వెంకన్న, తండు రేణుక, చైతన్య, రెహానాబేగం, శోభారాణి, సరిత పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేయాలి

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి: రోడ్డు మరమ్మతు పనులు వెంటనే పూర్తి చేయాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. నార్కట్‌పల్లి నుంచి అమ్మనబోలు వరకు జరుగుతున్న రోడ్డు మరమ్మతు పనులను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. నార్కట్‌పల్లి- అమ్మనబోలు రోడ్డు పూర్తిగా గుంతలు పడి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు తన దృష్టికి తెచ్చారన్నారు. నాణ్యతతో రోడ్డు మరమ్మతులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది రాకుండా చూడాలని రోడ్డు కాంట్రాక్టర్‌కు, అధికారులకు ఎమ్మెల్యే సూచించారు.



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

విద్యార్థులు మొక్కలు నాటి పరిరక్షించాలి

నల్లగొండ టూటౌన్: విద్యార్థులు మొక్కలు నాటి పరిరక్షించాలని ఎంజీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ అల్వాల రవి అన్నారు. వన మహోత్సవంలో భాగంగా బుధవారం యూనివర్సిటీ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో పసుపుల మద్దిలేటి, ఆకుల రవి, సుధారాణి, విజయ్, రామచంద్రుడు, శ్రీను పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

నల్లగొండ టౌన్: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలని కిసాన్ మోర్చా జాతీయ నాయకుడు గోలి మధుసూదన్‌రెడ్డి, బీజేపీ నాయకుడు మిరియాల వెంకటేశం అన్నారు. బుధవారం నల్లగొండలోని 35వ వార్డులో మిరియాల వెంకటేశం-కమలమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు మిరియాల సోమయ్య, సుదర్శన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. దీపంగి జగ్జీవన్, కిషన్, శ్రీధర్, నరేందర్ రెడ్డి, శ్యామల తారక్, సైదులు, రమేష్, శాంతికుమార్, వెంకన్న, పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి: మండలంలోని అక్కెనపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో బుధవారం పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి ఉపాధ్యాయులకు సభ్యత్వం అందజేశారు. సంఘం అధ్యక్షుడు ఎనుగుల శ్రీనివాస్‌రెడ్డి, సుంకరి భిక్షంగౌడ్, బసిరెడ్డి రవీందర్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటేశం, అయ్యప్పరెడ్డి, మ ద న య్య, ఇద్దయ్య, లక్ష్మారెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

మునుగోడు: కస్తూరిబా ఉపాధ్యాయినులకు సమ్మె కాలంలోని వేతనాలు చెల్లించాలని టీఎస్ యూటీఫ్ జిల్లా కార్యదర్శి గేర నర్సింహ డిమాండ్ చేశారు. బుధవారం మునుగోడులో నిర్వహించిన ఆ సంఘం మండల సర్వసభ్య సమావేశంలో ఉపాధ్యాయులకు సంఘం సభ్యత్వాలు అందజేసి మాట్లాడారు. సంఘం మండల అధ్యక్షుడు బి.రాములు, ప్రధాన కార్యదర్శి పెరిక నర్సింహ, ఉయ్యాల సోమయ్య, పిట్టల నాగరాజు, నరేష్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని పలు పాఠశాలల్లో టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కార్యదర్శి కాశిరెడ్డి కృష్ణారెడ్డి ప్రారంభించారు. మండల అధ్యక్షుడు నాగవరం శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శి పున్నా కృష్ణయ్య, ఉపాధ్యక్షులు వెంకట్‌కుమార్, స్వప్న, గోవర్ధన్, సికిందర్, రమేష్‌బాబు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మర్రిగూడ: మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న హిందీ సబ్జెక్టును బోధించడానికి గంటల ప్రాతిపదికన హెచ్‌పీటీ హిందీ అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్.శివస్వరూపరాణి బుధవారం తెలిపారు. డిగ్రీ, పీజీతోపాటు క్వాలిఫికేషన్ సర్టిఫికెట్లతో గురువారం ఉదయం పాఠశాలలో హాజరు కావాలన్నారు. మర్రిగూడ మండలానికి చెందిన వారికి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు.

పెన్షన్‌లు పెంచాలి

నల్లగొండ టౌన్ : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్‌లను రూ.6 వేలకు, ఇతర అన్ని రకాల పెన్షన్‌లను రూ.4 వేలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవిందు నరేష్‌మాదిగ డిమాండ్ చేశారు. బుధవారం నల్లగొండ పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో నిర్వహించిన వీహెచ్‌పీఎస్, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో వెంకన్నయాదవ్, బకరం శ్రీనివాస్‌మాదిగ, ఇరిగి శ్రీశైలం, మేడి శంకర్, కొమిరె స్వామి, మాచర్ల సుదర్శన్, కురుపాటి కమలమ్మ, బొజ్జ చిన్న, వంగూరు ప్రసాద్ మడుపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలు అందజేత



ప్రోత్సాహకం అందజేస్తున్న కడారి అనిత

నకిరేకల్ : పట్టణంలోని బాలికల జెడ్పీ హైస్కూల్‌లో పదో తరగతి 2024-25 ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు శ్రీజ, అక్షరకు పీఆర్‌టీయూ గౌరవ అధ్యక్షురాలు కడారి అనిత బుధవారం నగదు పురస్కారాలు అందజేశారు. ప్రథమ స్థానంలో నిలిచిన శ్రీజకు రూ.3వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన అక్షరకు రూ.2వేల ప్రోత్సాహకం అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అరుణారాణి, పీఆర్టీయూ అధ్యక్షుడు వంటల ఆనంద్‌బాబు, కృష్ణవేణి, జ్యోతి, సరిత, పద్మ, సునీత, మేరీ, కవిత, పుష్పాంజలి, జానకి, సత్యవతి, నవత తదితరులు పాలొల్గన్నారు.

ఎంపీఓ బదిలీ

మునుగోడు: మునుగోడు మండల పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న స్వరూపరాణి కట్టంగూరు మండలానికి బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో నకిరేకల్ పంచాయతీ అధికారిగా పనిచేస్తున్న మహ్మద్ అత్తార్ పర్వేజ్ మునుగోడుకు బదిలీపై వచ్చారు.

మంత్రి ఫ్లెక్సీకి పాలాభిషేకం

నల్లగొండ: పట్టణంలోని దేవరకొండ రోడ్డులో గల వినాయక హౌసింగ్ బోర్డు కాలనీలో ప్లాట్ల కోసం గతంలో డబ్బులు కట్టిన 90 మందికి న్యాయం చేస్తానని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హామీ ఇవ్వడంతో దరఖాస్తుదారులు బుధవారం మంత్రి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కనగల్ మాజీ జెడ్పీటీసీలు నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, చిట్ల వెంకటేశం మాట్లాడుతూ వినాయక హౌసింగ్ బోర్డు కాలనీలో 15 సంవత్సరాల క్రితం ప్లాట్ల కోసం డబ్బులు కట్టిన వారిలో 90 మందికి డ్రాలో పేర్లు రాలేదని తెలిపారు. డబ్బులు కట్టిన వారంతా 15 సంవత్సరాలుగా న్యాయ పోరాటం చేస్తున్నారని అన్నారు. మంత్రి కోమటిరెడ్డి అధికారులతో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో మురళి గౌడ్, అయితగోని కృష్ణగౌడ్, మారగోని రామచంద్రం, వేమిరెడ్డి భూపాల్ రెడ్డి, కదిరె సైదులు, మర్రి రమేష్, వద్దే నగేష్, బుర్రి వెంకటరెడ్డి, దోటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

నాంపల్లి: అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్‌కు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అట్లూరి శాంత కుమారితో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, సహాయ కార్యదర్శి రాజు, యాదమ్మ, స్వరాజ్యం, ఇందిరా, స్వప్న, కవిత, ప్రసన్న, సునీత, సరస్వతి, నాగలక్ష్మి పాల్గొన్నారు.

ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ టూటౌన్: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం నల్లగొండలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నల్లగొండలోని రామగిరి రామాలయం నుంచి క్లాక్ టవర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఏబీవీపీ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అలివేలి రాజు, జిల్లా కన్వీనర్ జినుకుంట్ల జయేందర్, శంకర్, సంపత్, శివకుమార్, హనుమాన్, సూర్య, శ్వేత, అమల, శివ, వరుణ్, కార్తీక్, రిత్విక్, గౌతమ్, చరణ్ పాల్గొన్నారు.

చిట్యాల: ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని చిట్యాలలో బుధవారం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకులు మొక్కలు నాటారు. ఏబీవీపీ జిల్లా నాయకులు కొంపెల్లి సూర్య, వంగూరు గణేశ్, పుల్లెంల గణేశ్, శ్రీకాంత్, నరేష్, మధు, బన్ని, సంపత్ పాల్గొన్నారు.



నల్లగొండ టూటౌన్: ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొన్న ఏబీవీపీ నాయకులు